

ఎల్వోసీని అందజేస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

# పేదలకు కేసీఆర్ సర్కారు అండ

## బాధిత కుటుంబానికి రూ.2లక్షల ఎల్వోసీ అందజేసిన ప్రభుత్వ విప్

కామారెడ్డి, అక్టోబర్ 1: అనారోగ్యంతో హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతున్న వడ్ల ప్రభాకర్ కుటుంబానికి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2లక్షల ఆర్థికసాయాన్ని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్వోసీని జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ సర్కారు పేదలకు అండగా ఉంటున్నదని, సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు కార్పొరేట్ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందుతున్నదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మామిండ్ల అంజయ్య, కాసర్ల రవీందర్, బాధిత కుటుంబ సభ్యుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

**కుల సంఘాలకు నిధుల ప్రొసీడింగ్స్ అందజేత**

భిక్కనూరు, అక్టోబర్ 1: మండలంలోని జంగంపల్లి గ్రామంలో ముదిరాజ్, యాదవ, విశ్వబ్రాహ్మణ, మాల సంఘాలకు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రూ. 3లక్షల చొప్పున మొత్తం రూ. 12లక్షల నిధులు మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆయా సంఘాల సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. కుల సంఘాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, ఉప సర్పంచ్ భాస్కర్ చారి, గుండ రాజు, గువ్వ బుచ్చయ్య, నీల వెంకటి, నీల నర్సింహులు, సార్గు నర్సింహులు, సార్గు రాములు పాల్గొన్నారు.



కుల సంఘాల ప్రతినిధులకు ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ప్రభుత్వ విప్

# స్పీకర్ పోచారానికి ఘన స్వాగతం

## ■ భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన ఆర్యవైశ్యులు

బాన్సువాడ, అక్టోబర్ 1: బాన్సువాడ పట్టణంలో ఆర్యవైశ్య సంఘ భవనం ప్రారంభోత్సవానికి హాజరైన స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డితోపాటు డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సంఘ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. స్పీకర్ స్వగృహం నుంచి ఆర్యవైశ్య భవనం వరకు కేరళ సంప్రదాయ వాయిద్యాల నడుమ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ మహిళా జిల్లా కార్యవర్గ సభ్యులు ఉడుగుల విజయలక్ష్మి సంజీవ్, మౌనిక ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలతో స్వాగతం పలికారు. గజమాలతో సభాపతి కుటుంబ సభ్యులను సన్మానించారు. అనంతరం చిన్నారుల ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు నాగులగామ వెంకన్న, నార్ల రత్నకుమార్, నాగరాజు, తాటి రామకృష్ణ, పాత రాజశేఖర్, సిర్న దత్తు, సాయిబాబా, చిదరి శ్రీనివాస్, నాగులగామ మురళి, అర్థం శేఖర్, బెజుగం వెంకన్న, భాస్కర్, ఉడుగుల సంజీవ్, కౌన్సిలర్ నార్ల నందకిశోర్‌తోపాటు రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్, గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, సొసైటీ అధ్యక్షుడు ఏర్వాల కృష్ణారెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ మోహన్‌నాయక్, పిట్ల శ్రీధర్, గురు వినయ్ కుమార్, బాబా, కౌన్సిలర్లు హకీం పాల్గొన్నారు.



స్పీకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా కార్యవర్గ సభ్యులు

**ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి**

ఆర్యవైశ్యుల సంక్షేమ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు స్పీకర్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘానికి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని కోరారు. ఇందుకు సభాపతి పోచారం సానుకూలంగా స్పందించారు. కార్పొరేషన్ ఏర్పాటు విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.



స్పీకర్ దంపతులతోపాటు కుటుంబ సభ్యులను గజమాలతో సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు

# స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

బాన్సువాడ టౌన్, అక్టోబర్ 1: మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఆదివారం హ్యూమానిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 50 యూనిట్ల రక్తం సేకరించగా, రక్తదానం చేసినవారిని ఏరియా దవాఖాన సూరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి మౌలానా రిజ్వాన్, అధ్యక్షుడు షకీల్, బ్లడ్ బ్యాంకు అధికారి డాక్టర్ శివదాస్, స్టాఫ్ నర్స్ వెన్నెల, పీఆర్వో ఆనంద్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




రక్తదానం చేస్తున్న పట్టణవాసులు

# చుక్కాపూర్‌లో భక్తుల సందడి

మాచారెడ్డి, అక్టోబర్1: మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా నలుమూలలతోపాటు ఇతర జిల్లాల ప్రాంతాల భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఒడిబియ్యం, పట్టెనామాలు, కోరెమీసాలు, కండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పలువులు నూతన వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్ తెలిపారు.



వాలీబాల్ కిట్‌ను అందజేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

## వాలీబాల్ కిట్ అందజేత

బీబీపేట్, అక్టోబర్ 1: మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామంలోని విద్యార్థులకు బీఆర్ఎస్ యూత్ నాయకుడు వసూలది గణేశ్ ఆదివారం వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ యువకులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

## నేడు దోమకొండలో గ్రామసభ

దోమకొండ, అక్టోబర్ 1: గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించనున్నట్లు ఈవో సౌజన్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచి నల్లపు అంజలి అధ్యక్షతన నిర్వహించే సభకు పాలకవర్గసభ్యులు, గ్రామస్తులు హాజరు కావాలని కోరారు.

# ప్రజలకు ఇబ్బందులు రానివ్వొద్దు

## మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన డీసీసీబీ చైర్మన్

బాన్సువాడ టౌన్, అక్టోబర్ 1: పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు హాజరవుతున్న రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఆయా కార్యక్రమాలతోపాటు బహిరంగ సభకు ప్రజలు భారీసంఖ్యలో తరలివస్తారని, వారికి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని స్థానిక నాయకులు, అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ గంగాధర్, వైస్ చైర్మన్ జుబేర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి, పట్టణ సీఐ మహేందర్‌రెడ్డి, నాయకులు దొడ్ల వెంకట్‌రాంరెడ్డి, పిట్ల శ్రీధర్, వాహబ్, మున్సిపల్ కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

**దళితులు భారీగా తరలిరావాలి..**

పట్టణంలో నిర్మించిన అంబేద్కర్ భవన్‌ను మంత్రి కేటీఆర్ ఈ నెల 4న ప్రారంభిస్తారని దళిత సంఘాల నాయకులు తెలిపారు. భవన నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రారంభోత్సవానికి దళితులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బాన్సువాడ ఏఎంసీ చైర్మన్ నర్సింహులు, వర్ని ఏఎంసీ మాజీ చైర్మన్ సంజీవులు, నాయకులు బంగారు మైసయ్య, మల్లూరి సాయిలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి



చీరల స్టాక్‌ను పరిశీలిస్తున్న ఏపీఎం, డ్వాక్రా సంఘం మహిళలు

# మండలానికి చేరుకున్న బతుకమ్మ చీరలు

భిక్కనూరు, అక్టోబర్ 1: బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు కానుకగా అందజేయనున్న బతుకమ్మ చీరలు భిక్కనూరు మండలానికి ఆదివారం చేరుకున్నాయి. ఈ సందర్భంగా చీరల స్టాక్‌ను ఏపీఎం శ్రీనివాస్ పరిశీలించారు. మహిళలకు గ్రామాల వారీగా త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఆయన వెంట డ్వాక్రా సంఘం మహిళలు ఉన్నారు.

## అర్చకులకు శిక్షణ తరగతులు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబర్ 1 : నగర శివారులోని మాధవ్‌నగర్ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో అర్చక కార్యశాలను ఆదివారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల నుంచి 170 మంది ధూపదీప నైవేద్య అర్చకులు హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి వచ్చిన వేదపండితులు భక్తివికాసం, ధార్మిక చింతన తదితర అంశాలపై అర్చకులకు అవగాహన కల్పించారు. మరో రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.